18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 14 డిసెంబర్ 2024 | పేజీలు 11

## సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలి : కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఈనెల 14 వ తేదీన జరిగే సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంక టేశ్వర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, నోడల్ ఆఫీసర్లు, తహసీ ల్దారులు, ఇరిగేషన్ అధికారులతో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 14వ తేదీన జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీ గా ఎలాంటి



పక్షపాతం లేకుండా పారదర్శకంగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు. ఎలక్షన్ విధు లు కేటాయించిన అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిందని అన్నారు. ఇప్పటికే ఎలక్షన్‌కు సంబంధించిన మెటీరి యల్ అంతా డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందన్నారు. చివరిగా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించే అధి కారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ని కల విధులు కేటాయించిన సిబ్బంది వారి విధులను సక్ర మంగా నిర్వహించి సాగునీటి సంఘాల ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సదుపాయం ఉండేలా చూసుకోవాలన్నారు.

# ముంచెత్తిన వరదలు

**ఉధృతంగా ప్రవహిస్తున్న కాళంగి నది**
**జాతీయరహదారి పైకి కాళంగి వరద**
**జలదిగ్బంధంలో వట్రపాలెం**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణ పరిసర ప్రాంతాలలోని పలు లోతట్టు ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా పట్టణ ంతా జలమయంగా మారడంతో పాటు, కాళంగి నది లో నీటి ప్రవాహ ఉధృతి పెరగడంతో పాటు కాళంగి డ్యాం గేట్లు ఎత్తడంతో కాళంగి నదిలో నీటిప్రవాహం పెరిగి నదికి ఇరువైపులా ఉన్న పల్లపు ప్రాంతాలలోకి వరద నీరు పొల్లడం తో పలు చోట్ల ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. స్థానిక చెంగాళమ్మ ఆలయం సమీపం లో ఉన్న గోశాల పూర్తిగా నీట మునిగింది. దాంతో పాటు జాతీయ రహదారి పడమరవైపు పంటపొలాలు పూర్తిగా మునిగిపోయింది. అలాగే వట్రపాలెం కూడా జలదిగ్బంధం లో చిక్కుంది ఇళ్లలోకి వరద నీరు రావడంతో అక్కడ ఉంటున్న కొందరికి అధి కారులు పునరావాసం కల్పించారు, దింతో పాటు ఆర్టీసీ డిపో సమీపంలో కూడా కాళంగి నది, నెటి కాలువ నీరు జాతీయరహదారి పైకి ప్రవహించ డంతో వాహనాల రాకపోకలకు కొద్దిగా అంత రాయం ఏర్పడింది. సూళ్లూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, సిబ్బందితో వెళ్లి అక్కడ వాహనాలు మెల్లగా దాటి వెళ్ళడానికి ఏర్పాట్లు చేశారు. నీటి ప్రవాహ ఉధృతిని తగ్గించడానికి కూడా ఏర్పాట్లు చేశారు.



## పుంగనూరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో

# కాసుల వర్షం




**ఆన్‌లైన్ సిస్టం మాయాజాలం**
**కార్యాలయంలో బ్రోకర్లదే హవా**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** రిజిస్ట్రేషన్ సేవలను ప్రభుత్వం ఎంత సరళతరం చేసినా సామాన్య ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు అందనంత దూరంలోనే ఉన్నాయి. రిజి స్ట్రేషన్ కార్యాలయాలు అధికారులు దళా రులకు కాసుల పంట కురిపించే కేంద్రా లుగా మారాయి. నిబంధనల పేరుతో ప్రజలను దోచుకోవడం నిత్య కృత్యంగా మారింది. రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చే ప్రజ లు తప్పనిసరిగా బ్రోకర్లను ఆశ్రయించేలా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు వ్యవహరిస్తు న్నారు. నిబంధనలపై సరైన అవగాహన లేని ప్రజలు డాక్యుమెంట్ రైటర్లు, బ్రోకర్లను సంప్రదించి పని కానిస్తున్నారు. దీంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారులతో లోపాయికారీ ఒప్పందం తో ప్రజలను మభ్యపెట్టి అదనపు రుసుము వసూలు చేస్తున్నారు. నిజానికి ఎవరి అవసరం లేకుండానే ప్రజలు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. ఆన్‌లైన్ ద్వారా ఇందుకు అవసర మైన సదుపాయాలను ప్రభుత్వం కార్డు విధానంలో అందుబాటు లోకి తెచ్చింది. అయితే ప్రజల్లో చాలామందికి ఆన్ లైన్ విధానం పట్ల అవగాహన లేకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. పుంగనూరు రిజిస్టర్ కార్యాలయంలో మిగతా 2లో

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 593 అర్జీలు

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని



జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శుక్రవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ అవకాశాన్ని సదరు గ్రామాలలోని బడుగు బల హీన వర్గాల ప్రజలు, నిరక్ష్యరాసులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 43గ్రామ సభలను నిర్వహిం చడం జరిగిందని తెలిపారు. జిల్లాలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతం గా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్నచిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్క రించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 5720 అర్జీలు అందాయని అందు లో శుక్రవారం 593 అర్జీలు వచ్చాయని మిగతా 2లో

**గూళూరుచెరువు నీళ్లలో మెయిన్‌లైన్ సరఫరాకు అంతరాయం**

## విద్యుత్ సిబ్బంది సాహసంతో విద్యుత్ లైన్ మరమ్మత్తు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** వడమాల పేట మండలంలోని గూళూరు చెరువులో మెయిన్ లైన్ నీళ్లలో ఉండడం వల్ల ఆ గ్రామానికి విద్యుత్ సరఫరా నిలచిపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విధి నిర్వహణలో భాగంగా వర్షాలతో నిండు కుండలా నీరు వున్న ఆ చెరువులోకి దైర్యంగా వెళ్లి విద్యుత్ లైన్ ను సరిచేసి విద్యుత్ సరఫరా చేశారు. దీన్ని గమనించిన పలువురు విధి నిర్వహణ అంటే విద్యుత్ శాఖాధికారులు, సిబ్బందిదే అని ప్రశంసల ఝల్లులు కురిపిస్తూ వున్నారు.



## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 593 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

అందులో ప్రభుత్వ భూ ఆక్రమణలపై -2, అలైనేషన్ పై-2, హౌస్ సైట్స్‌పై -10, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -57, రీ సర్వే పై -22, జీఎస్‌డబ్ల్యూఎస్‌పై -14, ఆర్ ఓ ఆర్ పై -361, ఇతర విషయాలకు సంబంధించి 81 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 7 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ డే సంబరాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్థానిక ఇందిరానగర్ ఎంపి యుపిఎస్ స్కూల్లో శనివారం ఘనంగా మెగా పేరెంట్స్ డే సంబరాలు జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఉపాధ్యా యులు ఎస్.లక్ష్మి దేవి నిర్మల, హిమబిందు ఆధ్వర్యంలో పిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రచారం చేశారు. అలాగే చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇందిరింనగర్ స్కూల్ ఆవరణలో మామిడి తోరణాలు, రంగవల్లికలతో పాఠశాల



కళకళలాడింది. పాఠశాల చైర్మన్ మెంబర్స్ కుసుమ కుమారి, గీత, సల్మా, రోజా, దీప, శ్రవంతి 25 వ వార్డు కార్పొరేటర్ నరసింహాచారి మెగా పేరెంట్స్ సమావేశానికి హాజరై. ముఖ్యంగా ఏ ర్యాంకు అందుకున్న సాధించిన జి.హాన్సికకు ఉపాధ్యాయులు హోలిసిక్ ప్రోగ్రెస్ కార్డు అందజేశారు. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు ప్రధానంచేశారు. చివరిగా డొక్కా సీతమ్మ సహపంక్తి భోజనాలతో మెగా పేరెంట్స్ సమావేశం పలువురిని ఆకట్టుకుంది.

## భూ సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నూరు రెవెన్యూ పరిధిలో చెన్నకేశవ



స్వామి దేవాలయంలో శుక్రవారం రోజు గూడూరు తహసీల్దారు ఎస్.చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లా డుతూ రైతులకు ఉన్న భూసమస్యలు పరిష్కరించడం కోసమే, ఈ రెవెన్యూ సదస్సులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రజా సంక్షేమమే రైతు సంక్షేమం అని లక్ష్యంగా ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ఉన్న భూసమస్యలను ఇందులో పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు రైతన్నల భూ పరిష్కరించాలని గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి.శివకుమార్ మాట్లాడుతూ ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని ప్రజలు పెట్టుకున్న అర్జీలపై తక్షణం సదస్సులో స్పందించి పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం భూసమస్యపై అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతు సంఘం నాయకులు బి.వి. రమణయ్య, వి.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరాలయంలో ఘనంగా కృత్తికా దీపోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కపిలేశ్వరాలయంలో కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం కృత్తికా దీపోత్సవం నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణ-"హర హర మహాదేవ శంభో శంకర" అనే మంత్రోచ్ఛారణల మధ్య "కార్తీక దీపోత్సవం" అత్యంత భక్తి పారవశ్యంతో జరిగింది.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జలపాతం వేగం కూడా పెరిగింది. దీంతో ఆలయంలోని పుష్కరిణిలోనికి భక్తులను అనుమతించరు. ఆలయ ప్రాంగణంలో మహిళలు నెయ్యి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు సాయంత్రం 6 గంటలకు గర్భాలయంలో, ఆ తరువాత శ్రీకపిలేశ్వర స్వామివారి ఆలయ గోపురం, శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ గోపురం, ధ్వజస్తంభంపైన దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఊంజల్ మండపంలో ఆకట్టుకునేలా శివలింగం, శూలం ఆకృతిలో ప్రమిదలు వెలిగించారు. ఆ తరువాత జ్వోలాతోరణం వెలిగించారు. ఈ కార్యక్రమంలో జేఈవో గౌతమి, వీజీవో సదా లక్ష్మి, డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## నేడు టీటీడీ స్థానిక ఆలయంలో కార్తీక దీపోత్సవం

తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ : తిరుపతిలోని గోవిందరాజస్వామివారి ఆలయంలో శనివారం కార్తీక దీపోత్సవం ఘనంగా జరుగనుంది. సాయంత్రం పుండరీకవల్లి అమ్మవారి ఆలయం నుండి కార్తీక దీపం, వస్త్రాలను ఆలయ ప్రాకారంలో ఊరేగింపుగా తీసుకెళ్లి గోవిందరాజస్వామివారికి సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఆలయం, ఉపాలయాల్లో కార్తీక దీపం వెలిగించనున్నారు.

**కోదండరామాలయంలో...** తిరుపతి కోదండరామాలయంలో శనివారం సాయంత్రం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని పుండరీకవల్లి అమ్మవారి సన్నిధి నుండి ఆలయ మర్యాదలతో పడి, కార్తీకదీపం, నూతన వస్త్రాలను ఊరేగింపుగా శ్రీ కోదండరామాలయానికి తీసుకువచ్చి, కార్తీక దీపాలు వెలిగిస్తారు.

# పుంగనూరు రిజిస్ట్రేషన్ కార్యాలయాలో కాసుల వర్షం

(మొదటిపేజీ తరువాయి)

ఎవరైనా నేరుగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొర్రీలతో ఆ దరఖాస్తులను పెండింగ్ పెడుతున్నారు. కేవలం దళారుల ద్వారా అందే దరఖాస్తులు మాత్రమే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆమోదానికి నోచుకుంటున్నాయి. ప్రజల సందేహాలు తీర్చాల్సిన రిజిస్ట్రేషన్‌శాఖ సిబ్బంది దళారులను ఆశ్రయించాల్సిందిగా సూచిస్తున్నారు. దళారుల వల్ల సిబ్బంది పనిభారం తగ్గుతోంది అని కార్యాలయంలో కొంతమంది సిబ్బంది భావిస్తుండడంతో నేరుగా దళారులు కార్యాలయాల్లో తిష్ట వేసి దర్జాగా పనులు కానిస్తున్నారు. ప్రతి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లకు నిర్దేశించిన సొమ్ము కన్నా అధికంగా వసూలు చేస్తున్నారు. ఇదంతా అనధికారికంగా సాగిపోతోంది. ఆన్లైన్లో సేవలు కూడా సామాన్యులకు అందుబాటులో లేకుండా మెలికలు పెడుతున్నారు. కార్యాలయాల్లో మధ్యవర్తులు వసూలు చేసిన సొమ్మును సాయంత్రం సబ్ రిజిస్ట్రార్ పేరుతో కొంతమంది సిబ్బంది కలిసి పంచుకుంటున్నారు అని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇందులో ఉన్నత అధికారులకు ప్రత్యేక వాటాలు ఉండటంతో అంతా గుట్టుగా వ్యవహారం సాగుతోంది. అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పటికీ సిబ్బంది తప్పించుకుంటున్నారు. ఇందుకోసం వీరు పటిష్టమైన మధ్యవర్తి వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు.

అంతా వీరి కనుసన్న లలోనే సాగుతుంది. మరోవైపు స్టాంపుల విక్రయం కూడా ప్రహసనంగా సాగుతోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన స్టాంప్ వెండింగ్ కేంద్రాలు నామమాత్రంగా సాగుతున్నాయి. చాలాచోట్ల మూతపడ్డాయి. దీంతో ప్రైవేట్ స్టాంప్ వెండర్లు రూ.10 విలువచేసే స్టాంప్ పేపర్ ను పేపర్ కు అదనంగా రూ.30 వసూలు చేస్తున్నారు. ఇది ఓ రకంగా ప్రజలను అడ్డుగోలుగా దోచుకోవడమే. ఇలాంటి అవినీతి కార్యక్రమాలు పుంగనూరు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గతంలో అనేకం చోటుచేసుకున్నాయి. అలాగే ఇక్కడ ఎదురు నిర్వహిస్తున్న ఓ ఎస్ ఆర్ స్థాయి అధికారి మాత్రం తనకు ఏమి ఎరగనట్లు వ్యవహరిస్తూనే తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది సిబ్బంది ద్వారా రోజు వేల రూపాయలు జేబులో వేసుకుని వెళ్తున్నట్లు ఆ కార్యాలయంలో పనిచేస్తున్న అతనికి గిట్టని సిబ్బంది చెబుతుండడం విశేషం.

# మునిగిన పంట పొలాలు

**రోడ్లపై పొంగిపొర్లుతున్న వరద నీరు**
**రైల్వే స్టేషన్ కు వెళ్లడానికి వీలు లేకున్న రహదారి**
**సొంత గూటికి చేరడానికి ఇబ్బందులకు గురవుతున్న గ్రామ ప్రజలు**



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన



అల్పపీడనం వాయుగుండంగా మారి మూడు రోజులగా కురుస్తున్న వర్షాలతో దొరవారి సత్రం మండలంలోని అయ్యపాలెం, దిగుమేల పాక గ్రామానికి వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వరద దాటికి పంట పొలాలు నీటి మునిగాయి. దీనికి తోడు కాలంగి రిజర్వాయర్ దగ్గర గేట్లు ఎత్తివేయడంతో కాలంగినది నుండి కోట పోలూరు కాలువల గుండా నీరు ఉధృతంగా ప్రవహించడంతో పోలిరెడ్డి పాలెం రైల్వే స్టేషన్ కు, పక్కనే ఉన్న రెండు గ్రామాలకు వెళ్లే బ్రిడ్జి వద్ద నీరు అర కిలోమీటర్ మేరకు నిలిచిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రెండు గ్రామాల నుండి మాంబట్టు సేజ్‌కు, శ్రీసిటీ సెజ్‌కు అనేకమంది మహిళలు, యువకులు రోజు వందల సంఖ్యలో వెళుతుంటారు ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ప్రజలు సరైన సమయానికి డ్యూటీకి వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నారు ఈ రెండు ఊర్లకు రోడ్డు లేకపోవడంతో నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా పక్కనే ఉన్న పొలాలు నీట ములగడంతో పంట నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుని దృష్టిలో పెట్టుకొని కోటపోలూరు కాలువకు బ్రిడ్జిని నిర్మించారు. అయితే అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఆ గ్రామాలకు ఏ రాజకీయ నాయకుడు కానీ ఎమ్మెల్యేలు కానీ రోడ్డు వేయడానికి చొరవ చూపకపోవడంతో గ్రామ ప్రజలు ఇప్పటివరకు ఇబ్బందులకు గురవుతూనే ఉన్నారు ఇకనైనా ప్రస్తుతం ఉన్న టిడిపి ప్రభుత్వం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గ్రామ ప్రజలను, రైతులను దృష్టిలో పెట్టుకుని పోలిరెడ్డి పాలెం రైల్వే స్టేషన్ కి వెళ్లే మార్గానికి మరియు అయ్యపాలెం గ్రామానికి వెళ్లే మార్గానికి రోడ్డు లేకపోవడంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రోడ్డును వేయాలని రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రయాణికులు గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

# శ్రీకాళహస్తి-వెంకటగిరి మార్గంలో రాకపోకలు బంద్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** వంతెనపై ఉదృతంగా ప్రవహిస్తున్న సున్నపుకాలువ హై లెవల్ కాజ్‌వేకు సంబంధిత గ్రామాలు డిమాండ్ చేశారు. తుఫాన్ ప్రభావంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రెండు రోజుల పాటు ఆగకుండా వర్షాలు పడటంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించిపోయాయి. విద్యార్థులు, రైతులు, ప్రైవేటు కర్మాగారాల సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్రీకాళహస్తి-వెంకటగిరికి వెళ్లే మార్గంలో ముచ్చివోలు ప్రధాన రహదారిపై సున్నపు కాలువ ప్రమాదస్థాయిలో రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు స్తంభించిపోయాయి. తొట్టంబేడు మండలం కాసరం, గుండెలుగుంట, చియ్యవరం, చోడవరం, అక్కుర్తి, ముచ్చివోలుతో పాటు వెంకటగిరికి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. వంతెనపై ఐదు అడుగుల మేర నీరుప్రవహి స్తోంది. గత్యంతర లేక పలువురు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వాహనాలు నీటిలో కొట్టుకుని పోయే పరిస్థితి నెలకొంది. వర్షాలు పడ్డ ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంది. వరద నీరు తగ్గే వరకు పిల్లలు పాఠశాలలకు దూరమవుతున్నారు. గతంలో కాజ్‌వే సైతం లేకపోవడంతో ఈ ప్రాంతంలో స్థానికుల ఇబ్బందులను గుర్తించి అప్పట్లో మంత్రిగా ఉన్న బొజ్జల



గోపాలకృష్ణారెడ్డి కాజ్‌వే నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు కొంతమేర సమస్యలు తీరిపోయాయి. అయితే ఆతర్వాత వచ్చిన నాయకులెవరూ దీని గురించి కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. భారీ వాహ నాలకు కాజ్‌వే చాలా చోట్ల దెబ్బతిన్నా కనీసం దానిపై తట్టెడు మట్టి పోసే దిక్కు లేకుండా పోయింది. ఈ ప్రాంతాల్లో ప్రజలు, రైతులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎవరూ స్పందించిన పాపాన పోలేదు. గత ప్రభుత్వంలో అయితే దీని గురించి ఎత్తే నాదుడే లేకుండా పోయారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక కాలువ పై హైలెవల్ వంతెన చేపట్టాలని రైతులు కోరుతున్నారు. పైగా బొజ్జల తనయుడే ఎమ్మెల్యేగా ఉండటంతో ఆయన స్పందించి నిర్మాణానికి చొరవ చూపాలని కోరుతున్నారు. అప్పట్లో మంత్రిగా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సహకారంతో కాజ్‌వే నిర్మాణాన్ని చేపట్టారు. ఆ తర్వాత మరమ్మతులు చేయకపోవడంతో కాజ్‌వే దెబ్బతింది. ప్రస్తుతం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రైతులు, స్థానికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ హైలెవల్ వంతెన నిర్మాణాన్ని చేపట్టాలి. వృత్తిరీత్యా పాల వ్యాపారం చేస్తుంటాను వరద దెబ్బతో రెండు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక శాసన సభ్యులు. అధికారులు స్పందించి హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

## జాతర ప్రశాంతంలో పోలీసుల పాత్ర కీలకం

**శ్రీకాళహస్తి గంగమ్మల కమిటీ సభ్యులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో ఏడు గంగమ్మల జాతర ఈ ఏడాది ప్రశాంతంగా నిర్వహించడంలో శ్రీకాళహస్తి పోలీసులు పాత్రకీలకమని శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మల కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం బేరివారి మండపం గంగమ్మ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్. వజ్రం కిషోర్. వినయ్‌లు శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లును సంత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



అనంతరం గంగమ్మ ప్రసాదాలను వారికి అందించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతరలో అల్లర్లు, గొడవలు జరగడం ఇదివరకు జరిగేవని, ఇప్పుడు అటువంటి వాటికి తావులేకుండా భక్తిభావంతో ఈ ఏడాది జాతర సంబరం అంబరాన్ని అంటిందన్నారు. ప్రజలు మెచ్చుకునేలా జరిగిన ఈ జాతర వేడుకకు శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. దేవస్థానం అధికారులు కూడా జాతర విజయవంతంలో తమవంతు కృషి చేశారని తెలిపారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనితీరు అభినందనీయమని కొనియాడారు. అందరి సమిష్టికృషే ఈ ఫలితంగా పేర్కొన్నారు.

## దుగరాజపట్నంలో రెవెన్యూ సదస్సు

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి తో పాటు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ రెవెన్యూ సదస్సుల కార్యక్రమం ప్రవేశపెట్టడం జరి గిందని వాకాడు తహశీల్దార్ రామయ్య అన్నారు. శుక్రవారం వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామంలో సర్పంచ్ శ్రావణి అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది.



ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామయ్య, ఎంపీడీఓ అన్నపూర్ణరావు, నాయకులు దోసకాయల కృష్ణమూర్తి, పూడి మహేంద్ర, రవి నాయుడు, రాము, రెవిన్ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ దుగరాజపట్నం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో భూ సమస్యల మీద వచ్చినటువంటి అర్జీలను సత్వరమే పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు.

## తుఫాన్ బాధితులను ఆదుకోండి-సీపీఎం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తుఫాను బాధితులను ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఈదులగుంటలో శుక్రవారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఇళ్లల్లోకి ముంపు నీరు చేరి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను పరామర్శించారు. లోతట్టు ప్రాంతాల్లోని పేదలు తుఫాను తాకిడికి దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వ యంత్రాంగానికి చీమ కుట్టినట్లు కూడా లేదని సీపీఎం



ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణం స్పందించి లోతట్టు ప్రాంతాల ముంపు బాధితులకు నిత్యావసర సరుకులు, భోజనం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటమునిగిన పంట పొలాలు.. ఆందోళనలో భీమవరం రైతులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నోటిదాక వచ్చిన కూడు ను తినలేని పరిస్థితిలో మండలంలోని భీమవరం దళిత రైతులు ఉన్నారు. ఏడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు సుమారు 60 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాయుడుపేట, పూతలపట్టు 71 వ జాతీయ రహదారి 6 లైన్ల విస్తరణలో పంటపొలాలకు దారిలేకుండా, పొలాల్లో



నుండి నీరు ఎటు వెళ్లలేక స్థితిలో ఆర్‌అండ్‌బీ అధికారులు మెగా కాంట్రాక్టు వారితో రోడ్లు ఏర్పాటు చేశారు. దీంతో రైతులు పంటపొలాల్లో నుండి నీరు దిగువకు వెళ్లేందుకు భీమవరం గ్రామం నుండి తూర్పు వైపు మరొక కల్వర్ట్ ఏర్పాటు చేయాలని, అధికారులు స్పందించి రైతులకు తగు న్యానం చేయాలని వారు కోరుతున్నారు. రైతులు దామెర ప్రసాద్ నాయుడు, కట్ల బాలరామాయ్య, కన్నలికృష్ణయ్య, అక్కుర్తి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం ఉన్నారు.

## నేడే నీటి పారుదలసంఘాలకు ఎన్నికలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని నాలుగు చెరువులకు శనివారం నీటి పారుదల సంఘాల ఎన్నికలు జరగనున్నట్లు తహసిల్దారు రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని మాంబేడు గ్రామానికి చెందిన కొత్తచెరువు, టీకే.పురం గ్రామంలోని సెంజి వెంకటరెడ్డి చెరువుకు ఎన్నికలు జరగనున్నాయని, రెండు చెరువులకు సంబంధించి 175 మంది రైతులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నారన్నారు. అదేవిధంగా బుచ్చిరెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన బుచ్చిరెడ్డి కండ్రిగ చెరువుకు 258 మంది రైతులు, వేణుగోపాలపురం గ్రామం దశబంధ చెరువుకు 145మంది రైతులు ఉన్నారని, నాలుగు చెరువులకు సంబంధించి 575మంది రైతులు తమ ఓటుహక్కును వినియోగించు కోనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.



## రైతులకు న్యాయం చేయాలి... వైకాపా నాయకుల డిమాండ్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** దేశానికి అన్నం పెట్టే అన్నదాతల కు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చిత్తూరు వైకాపా సమన్వయకర్త విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా వైకాపా నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలోని స్థానిక గిరింపేట దుర్గమ్మగుడి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లా వైకాపా నాయకులు పాదయాత్ర చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ విద్యార్థికి వినతి పత్రాన్ని సమర్పించారు. చిత్తూరు సమన్వయకర్త విజయానందరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కింద కేంద్ర సాయం కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో అదనంగా రూ.20వేలు ఇస్తామన్న చంద్రబాబు ఎన్నికల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు అందిస్తున్న ఎంఎస్పీ, రైతు పంట భీమాను ఎత్తివేయటం కూటమి సర్కార్‌కు రైతులపైన ఉన్న చిన్న చూపుకు తార్కాణమని



అన్నారు. తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, పంట ధరల స్థిరీకరణ చర్యలు చేపట్టి రైతుల వద్ద తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, ఎమ్మెల్సీ భరత్, మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ, కృపా లక్ష్మి, ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ సమరభేరి

**ఛలో నెల్లూరుకు వైసీపీ నేతలు**



**పెళ్ళకూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిపక్ష వైసీపీ మొదటి సమరభేరి మోగిస్తుంది. మరి ముఖ్యంగా రైతుల సమస్యల పోరాటానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఇందులో భాగంగా మండలంలోని గోమతి దాభ సర్కిల్ వద్ద సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య సారధ్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైకాపా నేతలు,రైతులు పెద్ద ఎత్తున రైతు గర్జనకు చలో నెల్లూరు కార్యక్రమానికి బయలుదేరారు. మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పి నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు మాసాలు ఐనా రైతులకు ఒక్క రూపాయి కూడ అందించకపోవడంపై రైతులు మండిపడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతుల కొరకు ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీబవ పథకం ద్వారా ఒక్క విడుత కూడ రైతులకు డబ్బులు జమచేయకపోవడం దారుణమన్నారు. రైతులకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం లేదని, గత ప్రభుత్వంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి, వైసీపీ నాయకులు చింతకాని మధుసూధన్ నాయుడు,గంజి మాతయ్య యాదవ్, మెహన్ రెడ్డి, పాపాడి ప్రతాప్ రెడ్డి,గోపాల్,ఎల్లు మోహన్, సాగి జితేంద్ర, బండి బాలు, కన్నలి బాలాజీ, పేట సుధాకర్, పసల రమణ, శ్రీపురం మునిరాజ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నిర్మూలించాలి

**కిషోరి బాలికలను రక్షించుకుందాం**

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

బాల్య వివాహాలను నిర్మూలించాలని జిల్లా చైల్డ్ కోఆర్డినేటర్ నాగమణి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిషోరి వికాసం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా బాల్యవివాహాలు నిర్వహిస్తు న్నారని అన్నారు. బాల్య వివాహాలు నిర్వహించడం వలన బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాంన్నారు. బాల్యవివాహాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే లింగ సమానత్వం, నైపుణ్య ఉపాధి లైంగిక వేధింపులు, బాల కార్మికుల నిర్మూలన గురించి వివరించారు.

ఏఓ రెడెప్ప ఆచ్చారి మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణా, నాణ్యమైన విద్య, ఆత్మరక్షణ గురించి అవగాహన కల్పించారు. అలాగే ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం, ఋతుక్రమం, వ్యక్తిగత పరిశుభ్రత, సంపూర్ణ ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఇందిరా, శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరి, ఐసీడీఎస్ సూపర్వైజర్ శిరీషా, ఎన్జీవో సుధాకర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నగరంలో ప్రతి హోటల్లో శుచి, రుచితో పాటు పెస్ట్ కంట్రోల్‌ను ఖచ్చితంగా పాటించాలి

**జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ప్రతి ఒక్క హోటల్లో కస్టమర్లకు నాణ్యమైన భోజనం అందించి, శుచి రుచితో పాటు, పెస్ట్ కంట్రోల్‌ను ఖచ్చితంగా పాటించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచించారు. శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో తిరుపతి నగరంలోని హోటల్ యాజమాన్యానికి, మేనేజర్లకు హోటల్లో స్టోర్ రూమ్, కిచెన్, పరిశుభ్రత, ఆహారనాణ్యత మొదలైన విషయాలపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆహార పదార్థాలు వండటానికి వీలైనంతవరకు స్టెయిన్ లెస్ స్టీలు వాడాలని , వండిన ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు కంప్లీట్ చేయాలన్నారు. ఒకవేళ మిగిలిన ఆహారాన్ని ఫ్రిజ్ లో పెట్టకూడదన్నారు. అలాగే వెజ్, నాన్ వెజ్ పదార్థాలను వేరువేరుగా ఫ్రిజ్‌లో ఉంచాలన్నారు. వేడి ఆహార పదార్థాలను 60 డిగ్రీల ఉష్ణోగ్రతలో, కూల్ పదార్థాలను 5డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉంచాలన్నారు. అదేవిధంగా భోజనం వడ్డించే వ్యక్తి తలకు హెడ్ క్యాప్, చేతులకు గ్లౌజ్, యాప్రాన్ డ్రెస్ వేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా డ్రైనేజ్ పరిధిలో కిచెన్ రూమ్ ఉండకూడదని, కిచెన్‌లో వంట చేసే వ్యక్తి పొగ త్రాగరాదని, ఉమ్మి వేయకూడదని, వంట పాత్రలను వేడి నీళ్లతో శుభ్రపరిచి వంట చేయాలని, తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా డస్ట్ బిన్‌లో వేయాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నుండి లైసెన్స్ పొంది అయోడిన్ ఉప్పును వాడి, శుచిరుచి కలిగిన నాణ్యమైన ఫుడ్‌ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వరరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్.మద్దిలేటి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నర్మదా, జగదీష్ ఫుడ్ సేఫ్టీ అధికారి, చిల్లీస్ హోటల్ అధినేత అంజి, న్యూట్రిషన్ ఇంటర్నేషనల్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ రమేష్, వివిధ హోటల్ యాజమాన్యం, మేనేజర్లు పాల్గొన్నారు.





## టౌన్ ప్లానింగ్. అభివృద్ధిపై ఎమ్మెల్యే బొజ్జల సమీక్ష

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణ, మున్సిపాలిటీ అధికారులతో ఎమ్మె ల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సమావే శంలో శ్రీకాళహస్తి పట్టణంలో సాని టేషన్. టౌన్ ప్లానింగ్. శ్రీకాళహస్తి పురపాలక సంఘం చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలు గురిం చి చర్చించడం జరిగింది. ఈ కార్య క్రమంలో గిరి కుమార్. మున్సిపా లిటీ అధికారులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ పరిశీలన :** పట్టణం రైల్వేస్టేషన్ ను ఎమ్మెల్యే బొజ్జల పరిశీలించారు.



రైల్వేస్టేషన్‌లో వసతులుపై ఆరా తీసి ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే టట్లు ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. తగిన నిధులు కేంద్ర ప్రభు త్వం నుంచి తీసుకువస్తామని. అదే విధంగా శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి పరిచి విస్తరింప చేయాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకు లు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటాం

- తెలుగు గంగ 8బీ కెనాల్ పనులు పూర్తయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- వరద ప్రభావిత గ్రామాల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పర్యటన

**తడ, మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తడ మండలంలో లోతట్టు ప్రాంతాలైన గ్రద్ద గుంట,చేని గుంట, వెండ్లూరుపాడు, కాదలూరు గ్రామాలలోని పంట పొలాలు నీట ముని గాయి గ్రామాలలోకి రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి వరి పైరు వరద ప్రభావంతో పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా" నెలవల విజ యశ్రీ అధికారులను అప్రమత్తం చేశారు వరద ప్రభావిత గ్రామాలలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు అత్యవసర సమ యంలో తప్ప బయటకు రావద్దని తెలియజేశారు గ్రద్ద గుంట, చేని గుంట గ్రామాలలో వరద ప్రభావంతో నీట మునిగిన పంట పొలా లను ఎమ్మెల్యే పరిశీలించారు పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరి హారం అందించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా తడమండల టిడిపి అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి రైతుల పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో వరద ప్రభావంతో చేతి అందవ లసిన పంట నీటి పాలవుతుందని నీటి కొరత ఏర్పడుతుందని భయం తో రైతులు ముందుగా పంటలు వేసుకోవడం వల్ల ప్రతి ఏడాది డిసెం బర్ నెలలో వచ్చే వరదకు పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా తెలుగుగంగ 8బి కెనాల్‌తో అండ గుండాల, చేని గుంట, గ్రద్ద గుంట, అక్కంపేట, చెరువులకు అనుసం ధానం చేస్తే చెరువుల్లో నీరు నిల్వ ఉంచుకొని రైతులు పంటలు వరద ప్రభావం తగ్గిన తర్వాత వేసుకునే అవకాశం ఉంటుం దని తెలుగు గంగ 8 ఏబి కెనాల్ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని కోరారు. తెలుగు గంగ కాల్వ ద్వారా 8బి కెనాల్ పనులు పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో తడ తహసిల్దార్ శరత్ బాబు, శ్యామ్ రెడ్డి, బొమ్మన ఫలనీ, విజయమ్మ, చెంచు రామయ్య, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ప్రజలకు సురక్షితమైన మంచి నీటిని అందించండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు సురక్షితమైన నీరు సరఫరా చేయాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. వర్షాల వలన నీరు నిలిచిన లక్ష్మీపురం, నారాయణపురం, తదితర ప్రాంతాలను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న



నేపథ్యంలో మనం సరఫరా చేసే నీరు, వర్షపు నీరు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు సురక్షితమైన నీరు సరఫరా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా మురుగునీటి కాలువల్లో చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఎక్కడైనా వర్షపు నీరు నిలిస్తే అక్కడ దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అన్నారు. మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టి, బ్లీచింగ్ చెల్లించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని నగరంలో వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. మెయిన్ రోడ్డు పక్కనే చేపల మార్కెట్ ఉండడం వలన దుర్గంధం వస్తోందని ఫిర్యాదులు రావడంతో చేపల మార్కెట్ ను పరిశీలించారు. మార్కెట్ కు వెనుక వైపు ఉన్న ప్రాతంలోనికి మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డీఓ కిరణ్మయి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ, మండలాల్లో లో తట్టు ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవలని అంతే కాకుండా వరద ఉధృతి తగ్గేంత వరకు రెవిన్యూ, పోలీస్, పంచాయితీ రాజ్, సిబ్బందిని పహారా ఉంచాలని సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆదేశాలను జారీ చేశారు. వీరితో పాటు ఆయా మండల తహశీల్దార్లు, తది తరులు పాల్గొన్నారు.




## కాణిపాకం వరసిద్ధుని సేవలో చిత్తూరు మేయర్ ఆముద

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని చిత్తూరు మేయర్ ఆముద శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు,అందజేశారు.



## అద్దెను సకాలంలో చెల్లించండి

### - నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని కొంగారెడ్డిపల్లి వద్దనున్న ఏఎస్ఎం మున్సిపల్ కాంప్లెక్స్ ను సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్ శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. కాంప్లెక్స్ లో దుకాణాలను పరిశీలించి, అద్దె బకాయిలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఏ దుకాణానికి సంబంధించి ఎంత బకాయిలు ఉన్నాయి దీర్ఘకాలికంగా బకాయిలు ఉన్న దుకాణాలు ఏవి వాటికి సంబంధించిన నోటీసులు ఇచ్చారా అని ఆరా తీశారు. మున్సిపల్ దుకాణాలను అద్దెకు తీసుకున్న దుకాణదారులు అద్దెలను సకాలంలో, సక్రమంగా చెల్లించాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలికంగా బకాయిలు ఉన్న దుకాణదారులకు సత్వరం నోటీసు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పలు దుకాణాలలో పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, దుకాణాల నిర్వహణ చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సహాయ కమిషనర్ వెంట ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, నగరపాలక అధికారులు ఉన్నారు.







### కాణిపాకం పడితరం,
# లడ్డూ పోటును పరిశీలించిన ఈఓ

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిలడ్డుపోటు నందు లడ్డు తయారి విధానంను, పడితరం స్టోర్‌ను ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. భక్తులకు విక్ర యించే స్వామి వారి ప్రసాదాలు లడ్డు నాణ్యతగా తయారు చేయాలని తయారు దారులకు సూచించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ఈ ఈ వెంకట నారాయణ, ఏ ఈవో లు రవీంద్రబాబు, హరిమాధవ రెడ్డి, సూపర్ డెంట్ వాసు తదితరులు పాల్గొన్నారు.



### తిరుపతి సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్
# తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోండి

**- తిరుపతి పార్లమెంటు పరిదిలోని ఈఎస్‌ఐ హాస్పిటల్స్, డిస్పెన్సరీల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి**
**- పార్లమెంటు జీరో హవర్‌లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతిలో సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ తక్షణమే ప్రారంభించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను తిరుపతిలో ప్రారంభించడానికి నిర్ణయం ప్రకటించి ఏడాది పూర్తవుతున్నా సిబ్బంది నియామక అనుమతుల విషయంలో జాప్యం కారణంగా ఇంతవరకు ప్రారంభం కాలేదని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేటి పార్లమెంటు జీరో హావర్‌లో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ అందుబాటులోకి రాక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఆరోగ్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సెంటర్‌ను తక్షణమే ప్రారంభించడానికి పూర్తి స్థాయిలో సిబ్బంది అనుమతులపై సమీక్ష పూర్తయ్యే వరకు అందుబాటులో ఉన్న సిబ్బందిని ఉపయోగించుకుని లేదా అవసరమైతే అదనపు కాంట్రాక్టు సిబ్బందిని నియమించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని గౌరవ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తిరుపతి, నెల్లూరు జిల్లా పరిదిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడ లోని 100 పడకల ఈఎస్‌ఐ హాస్పిటల్స్ నిర్మాణం ఆలస్యం కావడం కూడా ప్రధానమైన సమస్యగా మారిందని నిర్మాణం త్వరగా పూర్తయి త్వరలో అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తెసుకోవాలని అభ్యర్థించారు. అలాగే తిరుపతి 50 పడకల ఈఎస్‌ఐ హాస్పిటల్ పెరిగిన ఈఎస్‌ఐ లబ్దిదారుల అవసరాలను తీర్చేందుకు సరిపోవటం లేదని ఈ హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్ గా పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా, తిరుపతి జిల్లా సత్యవేడు, తిరుమల, నాయుడుపేట, వరదాయపాలెం నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఈఎస్‌ఐ డిస్పెన్సరీలు పని చేయడంలేదని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్ళారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి ఆరోగ్య సేవలను తక్షణమే ప్రారంభించి సమర్ధవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి తిరుపతి ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# తిరుపతి కలెక్టరేట్ ముందు అన్నదాతలకు అండగా వైసీపీ పోరుబాట

### - జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసిన భూమన

**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నదాతలకు అన్యాయం జరిగిందని, పెట్టుబడి సాయం, రైతు భరోసా, రాయితీ రుణాలు, పంటలకు గిట్టుబాటు ధర వంటి సౌకర్యాలు ఏవీ కల్పించకుండా పోవడంతో అన్నదాతలు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటూ "అన్నదాతకు అండగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ" నినాదంతో ఆ పార్టీ నేతలు నిరసన చేపట్టారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగానే శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ ముందు వైసీపీ నాయకులు పోరుబాట చేపట్టారు. జాతీయ రహదారికి ఆనుకుని వున్న కలెక్టర్ కార్యాలయం ముందు వైసీపీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన పోరుబాటతో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాటకు తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, జీడీ నెల్లూరు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. అన్నదాతలకు ప్రభుత్వం న్యాయం చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు రైతు భరోసా, పెట్టుబడి సాయాలను తక్షణ వారి ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేస్తూ కొంత సమయం నినాదాలు చేపట్టారు. ఆతరువాత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లి అక్కడి జిల్లా అధికారులకు వినతి పత్రం అందించారు. రాష్ట్ర వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం జరిగిన అన్నదాతకు అండగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం విజయవంతమైంది. జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే ప్రతిపక్షం రోడ్లుపైకి వచ్చుందంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ విధానాలు ఏ స్థాయిలో అమలు చేస్తోందో అన్ని వర్గాల ప్రజలు అర్థం చేసుకోవాలని విన్నవించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అన్నదాతలను నిలువునా మోసం చేశారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చకుండా ముఖం చాటేశారన్నారు. జగనన్న ప్రభుత్వ హయాంలో ఖరీఫ్, రబీ సీజన్లలో పంటల సాగుకు పెట్టుబడి సాయం అందించేవారని, రైతు భరోసా కింద రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేసేవారన్నారు. అలాగే ఏ సీజన్ లో ఏ పంట వేయాలి, ఆ పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వీలుగా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను నిర్మించిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ స్వామి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిలు మాట్లాడుతూ కూటమి



ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, పంటలు పండించే అన్నదాతలకు ఆర్థిక కష్టాలు తెచ్చిపెడుతున్నారన్నారు. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అన్న మాటలను ఇప్పుడు నిజం చేసి చూపిస్తున్నారని విమర్శించారు.

**అన్నదాతక అండగా నిలబడతాం:** రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయాల వద్ద చేస్తున్న పోరు బాటకు తరలివచ్చారని, అన్నదాతకు అండగా నిలబడతామని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలాగో నెరవేర్చడం లేదని, ఆ విషయం ప్రజలు కూడా తెలుసుకున్నారని, అయితే రైతులకు అందించే సహాయాన్ని కూడా అందకుండా చేయడం మహా పాపం అన్నారు. అందరికీ అన్నం పెట్టే అన్నదాతల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడరాదని, తక్షణం వారికి అందించాల్సిన సంక్షేమ పథకాలు అన్నీ అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ రైతులకు అన్యాయం జరగలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి భూమన అభినయ్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి రాజేష్ , తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషాలు మాట్లాడారు.

**పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు...**

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఆరు నెలలకే పోరుబాటకు జగనన్న పిలుపునివ్వడంతో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పోలీసులు అంచనా వేసుకున్నదాని కంటే ఎక్కువగా తరలిరావడంతో భద్రతా పరమైన చర్యలు తీసుకోవడానికి పలు రకాల ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించి శాంతియుతంగా నిరసన తెలపడంతో కలెక్టర్ కార్యాలయం వద్ద ఏలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. ప్రధానంగా చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గం నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు అత్యధికంగా తరలిరావడం పట్ల ఆ నియోజకవర్గ ఇన్ చార్జిలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డిలను జిల్లా పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డితో పాటు, శ్రీ కాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, సత్య వేడు ఇన్చార్జి రాజేష్‌లను మాజీ మంత్రి నారాయణస్వామిలు ప్రత్యేకంగా అభినందించారు.



# పార్లమెంటుపై దాడి జరిగి 23 ఏళ్లు

**- అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం**
**- త్యాగమూర్తులకు నివాళులర్పించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2001డిసెంబర్ 13న, ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రతీకగా నిలిచే పార్లమెంటుపై జరిగిన ఉగ్రవాద దాడికి ఎదురొడ్డి నిలిచి తమ ప్రాణాలను అర్పించి, అసువులు బాసిన భద్రతా సిబ్బందికి ఢిల్లీ పార్లమెంటు ప్రాంగణంలో ఘన నివాళులు అర్పించారు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. వారి త్యాగాన్ని స్మరించుకున్న ఆయన.., త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగుతామని నినదించారు. భారత పార్లమెంట్ పై ఉగ్రదాడికి 23 ఏళ్లు నిండాయి ప్రతి సంవత్సరం డిసెంబర్ 13న పార్లమెంటు ఆవరణలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు నివాళులర్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈసందర్భంగా శుక్రవారం అమర వీరులకు జోహార్లు అర్పించిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు. .వారి అత్యున్నత త్యాగానికి దేశం ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని పేర్కొన్నారు. ఉగ్ర దాడిలో జాతి గర్వాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరుల ధైర్యానికి, పరాక్రమానికి వందనం చేస్తున్నానని తెలిపారు. దేశానికి వారి సేవ, త్యాగం ప్రతి పౌరుడికి స్ఫూర్తినిస్తుందని ఎంపీ తెలిపారు.

## కుప్పంలో మరో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవసరం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ కేంద్రం, ఆర్డీవో కేంద్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న కుప్పంలో మరో సబ్ రిజిస్టార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కుప్పం ప్రజలు విన్నవిస్తున్నారు. జనాభాకు అనుగుణంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పనులు పూర్తి కావాలంటే సిబ్బంది, అదనపు కంప్యూటర్లు, అధికారులు అవసరం ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న సిబ్బంది ఏ మాత్రం సరిపోవడం లేదని ప్రజలు భావిస్తున్నారు. కుప్పం, శాంతిపురం,గుడిపల్లి, రామకుప్పం, ప్రాంతాలకు కుప్పం సబ్ రిజిస్టర్, ఒక కార్యాలయం ఉండగా ఇదే సందర్భంలో శాంతిపురం కేంద్రంగా మరో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి ఆదాయంగా ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్లు ఆలస్యం కావడమే కాకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి డాక్యుమెంట్లు అందజేయడానికి కూడా చాలా ఆలస్యం అవుతుందని ప్రజలు, శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు.



## డిఆర్ఈయు రైల్వే ఉద్యోగ కార్మికులు విజయోత్సవ ర్యాలీ




**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు టపాకాయ కాల్చుకుంటూ డ్రమ్స్ మేళ తందాలతో డిఆర్ఈయు రైల్వే ఉద్యోగ కార్మికులు విజయోత్సవ ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ గత 11 ఏళ్ల సంవత్సరం తర్వాత డి ఆర్ ఈ యు దక్షిణ మధ్య రైల్వే ఈయనను ఈనెల 4 5 తేదీల్లో ఎన్నికలు జరిగినాయి అందులో ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. 12వ తేదీ ఫలితాలు వచ్చాయి అందులో ఎస్ఆర్ఎంయు యూనియన్ కంటే డి ఆర్ యు యూనియన్ గణ విజయం సాధించింది చెన్నై డివిజన్ మొత్తం ఎర్రజెండా ఎగరవేయడం జరిగిందన్నారు అందుకు సిఐటియు అభినందనలు తెలియజేశారు అదేవిధంగా భవిష్యత్తులో రైల్వే అండదండలుగా ఉంటామని అన్నారు 11 ఏళ్ల తర్వాత డి ఆర్ యు యూనియన్ పుత్తూరులో మొట్టమొదటిసారిగా ఎర్రజెండా ఎగర సంతోషకరమన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే డి ఆర్ ఈయు అధ్యక్ష కార్యదర్శులు సురేష్, విజయ భాస్కర్, నాయకులు నాగరాజ్, పాండియన్, సిఐటియు నాయకులు ఏ విజయ్, యాసిన్ భాష, పురుషోత్తం, ప్రవీణ్ కుమార్, కృష్ణమూర్తి, యువరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ముంపు బాధిత ప్రాంతాల్లో జనసేన పార్టీ నాయకుల పర్యటన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రెండు రోజులుగా ఎడతెర పిలేని వర్షాలు కారణంగా పలు గ్రామాల్లో నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పలు గ్రామా లు సందర్శించారు. ఏర్పేడు మండలం. పాగలి పంచాయతీ. కుమ్మరిగుంట గ్రామం లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసు కుని మండల ఎంపీడీవో తో ఫోన్లో మాట్లాడి తక్షణమే వీధులల్లో నీరు తొలగించేలా చర్యలు చేపట్టాలని. స్ట్రీట్ లైట్లు వెయ్యాలని. దెబ్బతిన్న ఇళ్లుకి పరిహారం ఇవ్వాలని తెలిపారు. రెండు రోజులు వర్షాలు కారణంగా రోజువారీ కూలికి వెళితేనే పూట గడవని గ్రామ ప్రజలకి అన్నం ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వరస్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** చిత్తూరు-పీలేరు జాయితీ రహదారి పూతలపట్టు మండలంతిమ్మిరెడ్డి పల్లి వద్ద శుక్రవారం లారీ ఢీకొని తిమిరెడ్డి పల్లెదళితవాడకుచెంది రఘునాథయ్య మృతి చెందాడు.పూర్తి వివరాలు రఘునాథయ్య సెంటర్కు పాలు పోసి ఎడమవైపు మట్టి రోడ్లో నడిచి ఇంటికి వస్తుండగా పీలేరు నుండి చిత్తూరు వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి రఘునాథయ్యను ఢీకొనడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. సిఐ కేసు నమోదుచేసి కృష్ణమోహన్ దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ, బీసీ హాస్టళ్లను పరిశీలించిన బీజెపి నాయకులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికిపాటి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఎస్సీ. బీసీ హాస్టల్‌లను బిజెపి నాయకులు పరిశీలించారు. భారీ వర్షాలకు హాస్టల్ గదులు ఏవిధంగా ఉన్నాయో పరిశీలించారు. అనంతరం వంటశాలను పరిశీలించి విద్యార్థినులకు అందజేస్తున్న భోజనాలు వసతులపై ఏవిధంగా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో ఉన్న సమస్యలు విద్యార్థినులు బిజెపి నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి శైలజ. మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శైలజలు మాట్లాడుతూ ప్రస్తుతం పడుతున్న భారీ వర్షాలకు విద్యార్థులు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పరిశీలించడానికి. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఎస్సీ. బీసీ హాస్టల్ పరిశీలించామని. ఇక్కడ వసతి గృహాలు ఉండే విద్యార్థినిలు తమకు వారి కష్టాలను తెలియజేశారని. తాము స్వయంగా వసతి గృహాలను పరిశీలిస్తే నేడో రేపో అవి కూలిపోయే విధంగా వసతి గృహాలు పైకప్పులు ఉన్నాయని తద్వారా విద్యార్థినీలకు ప్రమాదలు జరిగె పరిస్థితులు గోచరిస్తున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను కేటాయిస్తూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ఉన్నత విద్యలు అందజేయాలనే దృడ సంకల్పంతో వసతి గృహాలు ఏర్పాటు చేస్తే అది కాస్త కొందరి అధికారుల వల్ల. వసతి గృహాలు పైకప్పు పెచ్చులు ఊడిపోతూ ప్రమాద స్థితిలో ఉన్నాయని. వసతి గృహాలు పరిసర ప్రాంతాలన్ని వ్యర్థాలతో నిండిపోవడంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం లేక కడు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని. వసతి గృహాలు సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న నిధులను సంబంధిత అధికారులు సద్వినియోగం చేసి, వసతి గృహాలను మరమ్మతులు చేపట్టి. వసతి గృహాల చుట్టూ ఉన్న ప్రదేశాలను చక్కదిద్ది ఆహ్లాదకరమైన పరిస్థితిలో విద్యార్థులు విద్యాభ్యాసం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికిపాటి రమేష్. మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి చాగనం శైలజ, మహిళా మూర్చ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞశ్రీ, బిజెపి నాయకులు కన్నా వెంకటేశ్వర్లు, జి వి .అమర్నాథ్, పుణ్యం ఢిల్లీ కుమార్, మోహన్ రావు, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.



## వడ్ల తంగళ్ చెంగల్రాయరెడ్డికి ఘన నివాళి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైఎస్ఆర్ విగ్రహం వద్ద రైతు సంఘాలు నాయకులు స్వర్గీయ చంగల్రాయి రెడ్డి ఐదవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి తండ్రి అయిన స్వర్గీయ చంగల్ రాయల్ రెడ్డి 5వ వర్ధంతి కార్యక్రమానికి శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, స్థానిక వైసీపీ నాయకులు హాజరయ్యారు. చంగల్రాయల్ రెడ్డి చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఆలయ మాజీ చైర్మన్ అంజూర్ శ్రీనివాసులు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంజూరు శ్రీనివాసులు మాట్లాడుతూ చంగల్ రాయల్ రెడ్డి పదు గురుకి ఉపయోగపడలన్న లక్ష్యంతో జీవించారని ఆయన లేని లోటు తీర్చలేనిది అన్నారు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని. ఆయన ఆశయాలును కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంటా ఉదయ్ కుమార్, రత్నం రెడ్డి, టోపి గోపి, భరత్ కుమార్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గంగమ్మను రజకులకు అప్పగింత



కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో గంగ జాతర సందర్భంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తూర్పు వీధిలో ఉన్న భజన మందిరంలో లాకర్ల ఉన్న గ్రామ దేవత శ్రీ బంగారమ్మను గట్టి బందోబస్తు మధ్య రజకులకు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ అప్పగించారు. అనంతరం అమ్మవారు రాజుల సంస్థానం చెందిన కుటుంబానికి వెళ్లి అభిషేకం నిర్వహించారు. అనంతరం పురవీధుల్లో ఊరేగితో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి సుబ్రహ్మణ్య రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. సిఐ హనుమంతప్ప,ఎస్ఐ రాజ్ కుమార్ గడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దారి సౌకర్యం కల్పించండి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** చాలా మంది ప్రజలు కరెంట్ ఆఫీస్ వద్దకు కరెంట్ బిల్లు కట్టడానికి వస్తుంటారు.ఏది ఏమైనాప్పటికీ ఏడిఏ చిన్నబ్బా కార్యాలయం కూడా ఆ రహదారిలోనే వెళ్లాలి. కానీ రాకపోవడానికి ప్రధాన గేటు వద్ద నీరు నిలిచిపోవడంతో కరెంటు బిల్లు కట్టేకి వచ్చే వినియోగదారులు బురదలోనే నడుచుకొని వెళ్లాలి. ఆ మార్గం గుండానే కరెంట్ అధికారులు కూడా వచ్చి వెళుతుంటారు. కానీ ఆ బురద గుంటను పట్టించుకునే నాథుడే కరువయ్యారని మిలటరీ సిద్దయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది ప్రజలు ఫోన్‌లో కరెంటు బిల్లులు కట్టేకి తెలి యక కరెంటుఆఫీసు వద్దకుకరెంటు బిల్లు ఎత్తుకొని వస్తుంటారు. కానీఆ బురద గుంటను బాగు చేయాలనిఒక్కరి కూడాఅనిపించడం లేదనిప్రజలు వాపోతున్నారు. తుపాను కారణము వలనఅక్కడనీరు నిలిచిపోవడంతో కార్యాలయానికి వెళ్లడానికి వీలు లేకుండా పోయిందని తెలిపారు. బురద పైమట్టి పోసి జెసిబి సహాయంతో చదును చేస్తే అక్కడ నీరు నిలవ కుండా పల్ల ప్రదేశానికి మీరు వెళ్ళిపోతుందనిప్రజలు తెలుపుతున్నారు.

## వ్యవసాయ అధికారి తీరుపై రైతుల ఆగ్రహం!

**వి.కోట మేజర్‌న్యూస్:** మండల వ్యవసాయ అధికారి నిర్లక్ష్యం కొనసాగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన సమయ పాలన అధికారి పాటించడం లేదు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయం తీయరు. మూడు గంటలకే మూసివేస్తారు. వివిధ సలహాలు సూచనల కోసం రైతులు కార్యాలయం వద్దకు చేరుకుని పడిగాపులు కాస్తున్నారు. చెప్పే వారే దిక్కు లేకపోయారు. అధికారి తీరుతో రైతులు విసిగిపోతున్నారు. పాలకులు సైతం పట్టించుకోలేదు. తగిన సలహాలు సూచనలు అందక రైతులు అవస్థలు పడుతున్నారు. కలెక్టర్ స్పందించి విధులుపట్ల తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్న వ్యవసాయ అధికారిపై కఠినచర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఇంటర్నేషనల్ స్పెషాలిటీ మెడికేర్ సెంటర్ హాస్పిటల్లో కన్సల్టేషన్ ఫీజు ఉచితం...

**మంగళం మేజర్ న్యూస్ :** తిరుపతి కరకంబాడి రోడ్డు మంగళం నందు ఆర్టీవో కార్యాలయం దగ్గర్లో ఇంటర్నేషనల్ స్పెషాలిటీ మెడికేర్ సెంటర్ నందు ఈనెల 15వ తారీఖున ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఈసీజీ, టూడి, ఏకో, టిఎంటి పరీక్షలను 50 శాతం డిస్కౌంట్ తో ఉచిత కన్సల్టేషన్ తో డాక్టర్ ని కలవవచ్చును.

# బాలికలను కాపాడుదాం..చదివిద్దాం

**కిశోరి వికాసంపై గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**ఇన్‌చార్జ్ కలెక్టర్ శుభం బన్సల్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలో (బేటీ బఛావ్ భేటీ పడావో) బాలికల ను కాపాడుదాం.. బాలికలను చదివిద్దాం అనే నినాదంను ప్రజల్లో అవగాహన కల్పించి, బాలి కలపై జరుగుతున్న నేరాలను అరికట్టే దిశగా.. సంబంధిత శాఖ అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శుభం బన్సల్ అధ్యక్షతన కిశోరి వికాసం జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం (టిఓటి) జరిగింది. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో (బేటీ బఛావ్ భేటీ పడావో) బాలికల ను కాపాడుదాం.. బాలికలను చదివిద్దాం అనే నినాదంను ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాల్య వివాహాలు, టీనేజి ప్రెగ్నెన్సీ, రక్తహీనత నివారణను ప్రాధాన్యతగా తీసుకొని బాలికల సంక్షేమానికి కృషిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సిడిపిఓలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులు సమన్వయం చేసుకొని బాధ్యతగా బాల్య వివాహాలు నివారణకు కృషి చేయాలని తెలిపారు. బాల్యవివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చడం వలన బాలికలు చదువుకు దూరం కావడం, అనారోగ్య సమస్యల పట్ల వారు ఎదుర్కొనే పరిస్థితులను తల్లిదండ్రులకు తెలియ చేయాలన్నారు. జిల్లాలో బడికి దూరం అవుతున్న బాలికలను గుర్తించి తిరిగి వారిని పాఠశాలలో చేర్చే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బాలికలు పాఠశాలల కు వెళ్లక పోవడానికి గల పరిస్థితులను తెలుసు కొని చదువు పట్ల వారికి శ్రద్ధ కలిగేలా వెల్ఫేర్ అసిస్టెంట్స్ ప్రేరణ కలిగించాలన్నారు. కిశోరి వికాసంపై గ్రామ/మండల స్థాయిలోని వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీసుశాఖ లతో సమావేశము నిర్వహించి చిన్న వయస్సులో గర్భందాల్చిన వారికి అవగాహన కల్పించి కౌమార దశ బాలికలను చైతన్యం పరచా లన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో



నినాదంలో ఆడ పిల్లల రక్షణ, వారి చదువు కోసం ముఖ్య ఉద్దేశ్యంగా కేంద్రప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వ సంబందిత శాఖల సమన్వయంతో ఈ కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆడ పిల్లలకు నేటి సమాజంలో రక్షణ లేకుండా పోయి ందని వారికి అండగా ఉండాలంటే ఆడపిల్ల గర్భస్థ శిశువుగా ఉన్నప్పటి నుంచి రక్షించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, అలాగే వారి కాళ్ళ మీద వారు నిలబడాలంటే వారి చదువును ప్రోత్స హించాలన్నారు. ఇలా చేయగలిగితే వారికి ఆడ పిల్లలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి వారి హక్కులను కల్పించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం భేటీ బచావో బేటి పడావో మీకోసం ఉచిత అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ల పోస్టర్‌ను ఇంచార్జ్ కలెక్టర్ శుభం బన్సల్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి శోభన్ బాబు, జిల్లా నైపుణ్యాధికారి లోకనాథం, మహిళా పోలీసు డిఎస్పి శ్రీలత, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, డిఎంహెచ్వో శ్రీహరి, సిడిపిఓలు, సూపర్వైజర్లు, టిఓటిలు, స్వచ్చంద్ర సంస్థలు, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెదుళ్లుచెరువు గ్రామం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మల్లెమడుగు రిజర్వాయర్ నుండి రాళ్ల కాలువ ఆనుకొని ఉన్న వెదుళ్లుచెరువు ఎస్‌టి.కాలనీ ముంపునకు గురి కాకుండా 4 సంవత్సరాల క్రితం ఎలాంటి అభివృద్ధి పనులు జరగనందు వలన అక్కడ గ్రామాలను పరిశీలించి ఇకపై భవిష్యత్తులో ఎలాంటి వరదలకు ముంపుకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువు అభివృద్ధి పనులకు కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట కాళహస్తి ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్, తహశీల్దార్ సురేష్ బాబు సంబంధిత అధికారులు కలరు.



# న్యాయవాదులు మధ్యవర్తిత్వ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర**



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు కోర్టు ఆవరణలో శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం కోసం మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశామని పుత్తూరుసీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్రతెలిపారు. ఈ బెంచ్ వద్ద ప్రెసైడింగ్ అధికారులుగా తాను, జూనియర్ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గోపాల్ కృష్ణలు వ్యవహరిస్తారన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో అన్నీ రకాల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. అందువల్ల కక్షదారులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్ కొచ్చే తీర్పు అంతిమ తీర్పు అని, దీనిపై అప్పీలు ఉండదని స్పష్టం చేశారు. అందువల్ల పోలీసులు, అధికారులు, న్యాయవాదులు చొరవ తీసుకుని ఎక్కువ కేసులు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నాని

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి అవిలాల పంచాయతీలో సాయి నగర్, లింగేశ్వర నగర్, గాంధీపురం, అవిలాల పంచాయతీలలో సమస్యలను స్థానిక నాయకులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ సిస్టమ్, తాగునీటి సమస్యతో పాటుగా ఇతర సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి సాయినగర్, లింగేశ్వరనగర్, అవిలాల, గాంధీపురం పంచాయతీ లను సందర్శించి చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి పాదనలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.





# ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటితో రాకపోకలకు అంతరాయం

**ఎంపీడీవో మనోహర్ గౌడ్, ఎఐ చిన్న బలరామయ్య ఆధ్వర్యంలో ముందస్తు పటిష్ట చర్యలు**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీటితో మండల పరిధిలోని రొయ్యల వాగు, బాలచంద్రారెడ్డి ఎస్టేట్‌వద్ద రోడ్డుపై వరద ఉధృతి పెరిగింది. కోగిలి చెరువు కలుజు, వడ్డీ కండ్రిగ వేము గుంటపాలెం మార్గమధ్యంలో చెప్టా, గుణపాడు సమీపంలోని రోడ్డు చప్టా పై నీరు పొంగి ప్రవహిస్తుండ డంతో ఆయా ప్రాంతాల పరిధి లోని గ్రామాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మల్లాంకు రెండు రోజుల నుండి రాకపోకలకు లేకపోవడంతో మండల కేంద్రానికి, నాయుడు పేటకు వెళ్లేందుకు ఆ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇటీవల కురిసిన వర్షాలకు బాలచంద్ర రెడ్డి ఎస్టేట్ వద్ద ప్రమాదవశాత్తు ఇద్దరు మృతి చెందడంతో స్థానిక ఎస్ఐ చిన్న బలరామయ్య ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, పర్యవేక్షిస్తున్నారు. ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న నీటితో వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ఎంపీడీఓ మనోహర్ గౌడ్, ఎస్ఐ చిన్న బాలరామయ్య ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## పేదవాడికి అండగా తెలుగుదేశం నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కే వి బి పేట గ్రామపంచాయతీ హరిజనవాడ లో మాజీ సర్పంచ్ భార్య పాంచాలమ్మ ను అలనా పాలన చూసుకునే వారు లేక ఒంటరి మహిళగా జీవనం సాగిస్తున్నది. అయితే ఇటీవల రెండు రోజులుగా భారీ వర్షాలతో ఆమె ఉన్న ఇంటి పూరిగుడిస కూలె పరిస్థితిలో ఉండడంతో ఆమెను స్థానిక అంగన్వాడి కేంద్రానికి తరలించి, కార్వేటినగరం మండల యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, దళిత నాయకుడు చంగలరాయిలు, ఆర్ కె వి బి పేట క్రియాశీల నాయకుడు నాగభూషణం రెడ్డి,ముని పరామర్శించి ఆమెకు దుస్తులు, పండ్లు, స్నాక్స్, భోజనం అందించి ఈమె గురించి గౌరవ ఎమ్మెల్యే థామస్ దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు.

## నేడు కార్వేటినగరంలో సాగునీటి సంఘాల ఎన్నికలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు తెలిపారు. ఆరు చెరువులకు ఆరు సాగునీటి సంఘాలు, కృష్ణాపురం జలాశయం కింద ఐదు సాగునీటి సంఘాలు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 18 టీసీలు 6 387 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక ఒక రోజు నిర్వహించిన జరుగుతుంది. ఉదయం నామినేషన్లు సాయంకాలం లోపల ఎన్నిక జరుగుతుందన్నారు.

## ప్రజలకు అల్పాహారం వితరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్ రావు శుక్రవారం ఉదయం గంగవరం మండలంలోని డ్రైవర్స్ కాలనీ యందు ఆయన తల్లి శాంతమ్మ, జ్ఞాపకార్థంగా అల్పాహారం వితరణగా ఇవ్వడం జరిగిందని మధుమోహన్ రావు తెలియ జేశారు. ఎన్నో సేవా కార్యక్రమాలలో ముందుండే మధుమోహన్ రావును ఈ సందర్భంగా అన్న దాన గ్రహీతలు ఆశీర్వదించి ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనను ఆశీర్వదించారు.

## రైతులు పంటలకు బీమా చేసుకోండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు పంటల సంబంధించి బీమాను చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి హేమలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి మరియు వేరుశెనగ పంటలకు దిగుబడి ఆధారిత పంటల బీమా, టమోట సంబంధించేసుకోవాలన మరియు మామిడి పంటలకు వాతావరణ ఆధారిత పంట బీమా ఉన్నది, పంట రుణాలు తీసుకోని రైతులు వరి పంటకు ఎకరాకు 84 రూపాయలు, వేరుశెనగకు ఎకరాకు 60 రూపాయలు ప్రీమియంను చెల్లించి దరఖాస్తు చేసుకోవలెను, పంట ఇన్సూరెన్సు చేసుకున్న రైతులకు పంట నష్టం వాటిల్లినచో వేరుశెనగ పంటకు ఎకరాకు 30,000 రూపాయలు, వరి పంటకు ఎకరాకు 42,000 రూపాయలు కవరేజ్ అవుతుంది, ప్రీమియం చెల్లింపు ఆఖరి తేదీ వేరుశనగ కి డిసెంబర్ 15 లోపు, వరి పంటకు డిసెంబర్ 30 లోపు చెల్లించ వలెను, రైతులు పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల అధికారులను, వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి ప్రమీల రాణి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయం సిబ్బందికి, ఓరియంటెషన్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని పంచాయితీలు అభివృద్ధి చెందాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. థీమ్ వారిగా కార్యచరణ మాస్టర్ నివేదిక తయారు చేసుకోవలన్నారు. 1 పేదరికం లేని, మెరుగైన జీవనపాధి గ్రామంగా ఉండున్నారు. అదేవిధంగా ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతి పంచాయితీలో నీరు కొరత లేకుండ చూడాలన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ ' గ్రామంలో మౌలిక సదుపాయాలు, సామాజికంగా. సురక్షితంగా మంచి పాలన కలిగి ఉండాలన్నారు.




## గూడూరు డిపో మేనేజర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** ఏపిఎస్ ఆర్టీసీ డిపోలో కండక్టర్, డ్రైవర్లు, అక్రమ సస్పెన్షన్ లను రద్దు చేయాలని గత ఏడు రోజులుగా నిరసన ఆందోళన, కార్యక్రమాలు చేపట్టడం జరిపినా ఉన్నతాధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఎస్. డబ్ల్యూ.ఎఫ్. సభ్యులు (సి.ఐ.టి.య) అనుబంధం ఆధ్వర్యంలో గురువారం నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి శుక్రవారానికి రెండవ రోజుకి చేరుకొంది. దీక్షల్లో వై.సుధాకర్ రాజు, ఏ.శీనయ్య లకు సి.ఐ.టి.యు. సీనియర్ నాయకులు యం.శేషయ్య, మెడలో ఎర్ర రిబ్బన్లు వేసి దీక్షల్లో కూర్చోబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.డబ్ల్యూ.ఎఫ్ డిపో నాయకులు కె.యస్. వాసులు మాట్లాడుతూ 1/2019 సర్కులర్ ని డిపో మేనేజర్ అమలు చేయడంలో వివక్షపూరితంగా కొంతమందికి మాత్రమే అమలు చేసి, మరి కొంతమందిని అన్యాయంగా అక్రమంగా సస్పెండ్లు చేయడాన్ని తప్పుపట్టారు. ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో వివక్షత చూపుతున్న గూడూరు డిపో మేనేజర్ పై ఉన్నతాధికారులు ఇప్పటికైనా విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకొని అక్రమంగా సస్పెండ్ చేయబడిన ఉద్యోగులను విధులలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు కొనసాగిన దీక్షల్లో ఎస్. డబ్ల్యూ.ఎఫ్.సభ్యులు అధ్యక్షులు సి.హెచ్.రాము ఎస్.కృష్ణయ్య,ఇ. భాస్కర్,ఎస్.ఎస్.వి.కృష్ణ, ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు జోగి. శివకుమార్, జిల్లా సి.ఐ.టి.యు జిల్లా కమిటీ సభ్యుల పి.శ్రీనివాసులు, గూడూరు సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.వి. రమణయ్య,ఎస్.సురేష్, ప్రజా సంఘాల నాయకులు కే.ఆర్. దాసరి,ముత్యాలయ్య, బి. చంద్రయ్య,గుర్రం రమణయ్య, జి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు



## ఆయుర్వేదిక్ వైద్యశాలను సందర్శించిన జనసేన నేత

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీలో ఆయుర్వేదిక్ వైద్యశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న. తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1964 సంవత్సరంలో ఏర్పాటైన ఆయుర్వేద వైద్యశాల.ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. కొత్త వైద్యశాల నిర్మాణం చేపడతామన్నారు..కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తప్పకుండా కొత్త నిర్మాణం చేపడతాం. ఈ విష యాన్ని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం... వీలైనంత తొందరలో కొత్త భవనం నిర్మాణ పనులు చేపడతాం.గత ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ స్థితికి కారణం. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తన సొంత పంచాయతీలోనే శిథిలవస్తులకు చేరుకున్న భవనాన్ని కొత్త భవనం నిర్మాణం చేపడతామని గతంలో చెప్పి ఐదు సంవత్సరాలు గడిచిపోయింది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, బియ్యం పురం గ్రామపంచాయతీ అధ్యక్షులు దివాకర్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమలై, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, జనసేన నాయకులు లోకనాథ్ రెడ్డి, నూతన ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సయ్యద్ దర్గాలో భారీ అన్నదానం

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్ ల సయ్యద్ ఖాదర్ వల్లీ దర్గా కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు.దాదాపు 60 సం. నుండి ప్రతీ సంవత్సరం గంధమహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. గురువారం దర్గా కమిటీ ఆధ్వర్యంలో 12వ తేది శుక్రవారం గంధమహోత్సవం నిర్వహించి, గంధం ను సాధుపేట, జనార్ధన్ రెడ్డి కాలనీ లలో ఊరేగింపు నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో సయ్యద్ ఖాదర్ వల్లీ దర్గాను పూలతో అలంకరణ చేసి, దాదాపు 500 మందికి అన్నదానం చేశారు. పట్టణం లోని ప్రజలు, పలు గ్రామాల ప్రజలు సయ్యద్ ఖాదర్ వల్లీ దర్గా ను దర్శంచుకొని, గంధం, భోజనం చేసుకొని వెళ్లారు. దర్గా నిర్వాహకులు మాట్లాడుతూ, గత60 దసరా సంవత్సరాలనుండి, సయ్యద్ ఖాదర్ వల్లీ దర్గా లో గంధమహోత్సవం నిర్వహించి అన్నదానం చేయడం ఆచారం గా వస్తుంది అని,అదే ఆచారం పాటిస్తూ గంధం నిర్వహించిఊరేగింపు చేశామని,.ఈ కార్యక్రమం లో దర్గా కమిటీ నిర్వాహకులు మస్తాన్, మురళీధర్, ఖాలేషా, సలీం, యజ్దాన్ భాయ్, లెమన్ ఖాలేషా, నజీర్,బిక్కు సాహెబ్ షబ్బీర్ భాయ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో కార్తిక కృత్తిక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కుమారగిరిపై వెలసిన వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి కొండపై కార్తీక దీపం వెలిగించబడును. పుష్కరిణి వద్ద కార్తీకదీపం వెలిగించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలం ఏర్పాటు చేశారు. ఉభయ దాతలు కందుకూరి భూపతిరెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో కృష్ణ నాయక్, మాజీ సుబ్రమణ్య స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంట

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రబావంతో మూడు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు మండలంలో పెద్ద సంఖ్యలో వరి పంట నీట మునిగింది. ఈ వర్షానికి కంచనపల్లె, బోనుపల్లె చెరువులు నిండి కలుజులు పారడంతో ఈ చెరువులు కింద పదుల సంఖ్యలో ఎకరాలు వరి పంట నీటి పాలైంది. దీంతో అన్నదాతలు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం స్పందించి వరి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.



## గంగమ్మకు రాహుకాల పూజలు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం లోక సుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ఈవో ఏకాంబరం, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





# యువత ప్రతిభకు చక్కని వేదిక యువ ఉత్సవ్

## - యువతరానికి టీటీడీ బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి ఉద్బోధ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ఉండడంతోపాటు వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయని జిల్లా యువజన అధికారి టీటీడీ బోర్డు సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. యువతరం సానుకూల దృక్పథంతో ఈ పోటీ ప్రపంచంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన ప్రసంగిస్తూ జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువతకు ఉద్బోధించారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్ర, చిత్తూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ యువ ఉత్సవ్ లో వచ్చిన అవకాశాన్ని యువతి ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్ సూచించారు. ఉరకలెత్తే ఉత్సాహం చూపించే యువతను చూస్తే తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. తిరుపతి జిల్లా యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలన్నారు. SPMVV డీన్ డాక్టర్ కాత్యాయని మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. యువ ఉత్సవంలో భాగంగా మిల్లెట్స్, ఇతర స్టాళ్లను ఏర్పాటు చేశారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి జి. జ్ఞానశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు. అనంతరం కల్చరల్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ శైలేశ్వరి మాట్లాడుతూ ప్రజలలో మన దేశం విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలను సృష్టించడం చేయవచ్చని తెలిపారు. సెట్విన్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కే మోహన్ మాట్లాడుతూ భారతదేశం ఇటీవల సంవత్సరాలలో వివిధ రంగాలలో సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదిక అన్నారు. నెహ్రూ యువ కేంద్రం వారికి యువ ఉత్సవ్‌లో ప్రతిభావంతులైన యువత విస్తృత స్థాయిలో నిమగ్నమై ఉన్నారని నిర్ధారించడానికి, పెయింటింగ్ లో 60 మంది పద్యాలు 5 మంది ప్రసంగం కు 20 మంది ఫోటోగ్రఫీ కు 50 మంది జానపద/సాంప్రదాయ కళలు 15 టీంలూ పాల్గొన్నందుకు సంతోషకరమన్నారు.

అలాగే యూత్ క్లబ్ సభ్యుల కోసం ఫోరమ్ వంటి ప్రతిభను చేర్చడానికి ఈ కార్యక్రమంలో భాగంగా చేయబడటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. మన జిల్లా యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయిలో రాణించాలని జిల్లా గణాంకాధికరి ఎం సి బాబు రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత, కళాశాల యువతీ యువకులు పాల్గొన్నారు.




# రెవెన్యూ సదస్సుకు 24 ఫిర్యాదులు

**చౌడేపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన రెవిన్యూ సదస్సు కు డిప్యూటీ తాహశిల్దార్ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహశిల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ , సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రమా స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని,రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెస్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తుల నుండి పిర్యాదులు స్వీకరించారు.మొత్తం 24 పిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ భారత్ వరుణ్, స్థానిక తెలుగుదేశం నాయకులు హరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భారతి, మండల సర్వేయర్ గుణశేఖర్, వి.ఆర్.ఓ లు మల్లికార్జున రెడ్డి, వెంకట్రమణ, రవినాయక్, విజయకుమార్ రెడ్డి, శ్రీజ, మంజుల, రెడ్డెప్ప, జ్యోతి, సుప్రియ , సుగుణమ్మ, యశోధ, సర్వేయర్లు, మణి, మోహన్ సిబ్బంది, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మత్తు పనుల నిమిత్తం, చెట్లు కొమ్మలు తీయుట కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరుగును. పుత్తూరు పట్టణం, రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ శాఖ ఏడి శంకరం అర్బన్ ఎఇ జై సాయి తెలిపారు. అందువల్ల ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. అలాగే విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా అక్కగార్లకు కార్తీకమాస పూజలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుమల మొదటి కనుమ రహదారిలో గల అక్కగార్ల గుడిలో ఏడుగురు అక్కగార్లకు శుక్రవారం ఉదయం టీటీడీ రవాణా విభాగం ఆధ్వర్యంలో కార్తీకమాస పూజ ఘనంగా నిర్వహించారు. అక్కదేవతలకు ప్రతి సంవత్సరం కార్తీకమాసపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. టీటీడీ డ్రైవర్లు, స్థానికులు కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు. టీటీడీ రవాణా విభాగం ఆధ్వర్యంలో అక్కగార్లకు సారె సమర్పించారు. కనుమ రోడ్డులో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించేలా అనుగ్రహించాలని అక్కగార్లను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ లా ఆఫీసర్ ఏ.వరప్రసాదరావు, డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, శ్రీమతి ఆశాజ్యోతి, రవాణా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి మరింత శక్తిని ప్రసాదించాలి

**- డా.సీకే.లావణ్య బాబు**

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు ప్రజారంజక పాలన అందిస్తున్న టీడీపి కూటమి ప్రభుత్వం మరింత ప్రజలకు సేవ చేసే శక్తిని ప్రసాదించాలని తెదేపా నాయకులు చిత్తూరు మాజీ శాశన సభ్యులు సీకే.బాబు సతీమణి డా.సీకే.లావణ్య బాబు శుక్రవారం తిరుపతి జిల్లా శ్రీనివాస మంగాపురం నందు వెలసిన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కోరి ప్రార్థించారు అనంతరం ఆలయం వెలుపల శ్రీవారి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్‌కు టీవీ

**శాంతిపురం మేజర్ న్యూస్ :** రాళ్ళబూదుగూరు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ ఏఎంసీ డైరెక్టర్ బసవరాజు 70 వేల రూపాయల విలువచేసే సోనీ బ్రావియా టీవీను రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల వీక్షణ కొరకు ఎస్సై నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ డైరెక్టర్ బసవరాజు మాట్లాడుతూ తన అబ్బాయి కిరణ్ జ్ఞాపకార్థం టీవీను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ బసవరాజు ను అభినందిస్తూ, వీరు అందించిన టీవీ ద్వారా మండలంలోని కెమెరాలను దీనికి అనుసంధానం చేసి పర్యవేక్షిస్తామని తద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడానికి దోహదపడుతుందని తెలిపారు. ఇంకా మండలంలో అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రయత్నిస్తున్నామని సాధ్యమైనంత త్వరలో అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరా అమరుస్తామని దాతలు ఎవరైనా ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా సహాయ పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పరమేష్, కళ్యాణ్,బేటప్ప, టిడిపి నాయకుడు పీఎం రాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సోమవారం మండల సర్వసభ్య సమావేశం

**– తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్ర నాథ్**



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు. అన్ని శాఖలు అధికారులు హాజరు కావాలని కోరారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**పాకాల మేజర్ న్యూస్:** రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాకాల మండలం కే వడ్డేపల్లి రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు కౌశిక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను, రైతులు వరి , వేరుశనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద, పంటలకు పంట బీమా చేసుకోవాలని, దీనిలో భాగంగా వరికి ఒక ఎకరాకి 42,000 రూపాయలు భీమా వర్తిస్తుందని, దీనికిగాను రైతు కేవలం 630 రూపాయలు మాత్రమే ప్రీమియం చెల్లించాలని, అదేవిధంగా వేరుశనగ పంట కి ఒక ఎకరాకి 30000 రూపాయలు బీమా వర్తిస్తుందని దీనికి గాను రైతులు 450 రూపాయలు మాత్రమే ప్రీమియం చెల్లించాల్సి వస్తుందని తెలియజేశారు. రైతులు పంట బీమా చేసుకునేందుకు చివరి తేదీలుగా వరి పంటకు గాను డిసెంబర్ 30వ అని, వేరుశనగ పంటకు గాను డిసెంబర్ 15వ అని, వివరించారు. అదేవిధంగా పంట బీమా చేసుకోవడం వలన పంటలకు ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వలన నష్టం చేకూరితే సదరు రైతుల పంటలకు బీమా వర్తిస్తుందని కూడా తెలియజేశారు.

## తెలుగు తమ్ముడి దురుసు ప్రవర్తన

### అధికారులపై దౌర్జన్యం... విస్తుపోతున్న అధికార యంత్రాంగం

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలో ఓ తెలుగు తమ్ముడు రెచ్చిపోతున్నాడు. అధికారుల పట్ల




దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. వివరాల్లోకెళ్తే నెర్నిపల్లి గ్రామానికి చెందిన ఓ తెలుగు తమ్ముడు అధికారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో కుంబార్లపల్లి గ్రామపంచాయితీలో శుక్రవారం రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ పంచాయతీకి సంబంధంలేని నాయకుడు సదస్సులోకి దూసుకొచ్చాడు. దయ్యాలపల్లి ఎస్సీ కాలనీ భూమిలో ఆక్రమణకు పాల్పడ్డారు. ఈ విషయం దళితులు ఎస్సీ ఎస్టీ మానిటరీ విజిలెన్స్ సమావేశంలో మండల తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న నాయకుడు తన దగ్గర ఉన్న నకిలీ పత్రాలతో అధికారి వద్దకు వెళ్లారు. రెవెన్యూ సదస్సులో ఉన్న అధికారితో వాగ్వాదానికి దిగాడు. నేను అర్జీ ఇస్తే పరిశీలించకుండా పక్కన పెడతారా.. ఏమనుకుంటున్నారు. నేను ఒక నాయకుడు అంటూ విర్రవీగాడు. రెవెన్యూ సదస్సు జరిగిన పంచాయతీ పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిని అధికారి తీసుకొని వివరాలు నమోదు చేసుకుంటున్నారు. మధ్యలో ఓ కాగితం తీసుకొచ్చాడు. చూస్తామనేసరికి రెచ్చిపోయాడు. బహిరంగ దూషణ పర్వానికి దిగాడు. పక్కనే ఉన్న అధికార పార్టీ నాయకులు నిలువరించారు. ఇలా ప్రవర్తించడం తగదని హెచ్చరించారు. ఇదే కాకుండా నెర్నిపల్లి గ్రామ సచివాలయంలోని అధికారుల పట్ల ఇలాగే ప్రవర్తించాడు. దౌర్జన్యానికి దిగాడు. అధికార పార్టీ నాయకులు క్షమాపణ చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. లేకుంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు వరకు వెళ్లేది. అధికారం ఉందన్న సాకుతో అధికారుల పట్ల అతిగా ప్రవర్తిస్తున్నాడు. తాను చెప్పిందే శాసనం..మాటకు ఎదురు చెప్పకూడదన్న దృక్పథంతో ముందుకు పోతున్నాడు. తప్పును తప్పని చెప్పిన...ఎదురు మాట్లాడిన ఓర్వ లేకుండా దౌర్జన్యానికి దిగుతాడు. అధికారముంది మీ కథ తేలుస్తానని బెదిరిస్తాడు. నాయకుడి చేష్టలతో అధికార పార్టీ పరువు పోతోంది. అధికార పార్టీ అధినాయకులు ఈ నాయకుడిని అదుపులో ఉంచుకోకపోతే పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు.



## వాహన దారులు ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ బ్రహ్మనాయుడు

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా కాళంగి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో సూళ్లూరుపేటకు కాళంగి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో చెంగాళమ్మ గుడి సమీపంలో ఉన్న కాళంగి నది బ్రిడ్జి డ్యామేజి కావడంతో అపాయం పొంచి ఉండంతో భద్రతను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జిపై వచ్చే వాహనాలను తాత్కాలికంగా నిలిపి వేయుట



జరిగిందని సూళ్లూరుపేట ఎస్ ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. కంపినీ బస్సులు నడిపే డ్రయివర్లు హాలీ క్రాస్ రూట్ ద్వారా పట్టణంలోకి ప్రవేసించాలన్నారు. ప్రయాణికులను హైవేపై నదిలేసి వెలిపోతే ఏదైన ప్రమాదం జరిగిన సమక్షంలో బస్సు డ్రైవర్లు మరియు యాజమాన్యం భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### కంచిమఠంలో ఘనంగా ప్రారంభమైన

## వేద శ్రౌత స్మార్త వేద విద్వన్ మహాసభలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణా విజయదుర్గ శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి శ్రౌత స్మార్త విద్వన్ మహాసభ 44వ వార్షిక పరీక్షలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి సమక్షంలో వేద పండితులు గణపతి హెూమం నవగ్రహహెూమం నిర్వహించారు. అనంతరం శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అమృత హస్తాల మీదుగా జ్యోతి వెలిగింపుతో మహాసభ ప్రారంభమైంది. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. సనాతన ధర్మానికి వేదమే మూలమని, వేదము చేతనే లోక సంరక్షణ జరుగుతున్నదని, లోక సంరక్షణ జరగాలంటే వేద పరిరక్షణ అత్యవసరవని ఆయన ఉద్ఘాటించారు. వేదములో వేద భావం మాత్రమే ఉంటుందని భేదభావం ఉండదన్నారు. వేల సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు అవాంతరాలు ఎదురైనా కూడా ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యంతో వేదం నిలబడడానికి వేద భావమే కారణము అని అన్నారు. కుటుంబ వ్యవస్థ మంచివిగా ఉండాలని, విశాల దృక్పథంతో వేదమార్గాన్ని అనుసరించాలని ఆకాంక్షించారు. సనాతన హిందూ వైదిక ధర్మాన్ని అందరూ పాటించాలని ధర్మ ప్రచారాన్ని విస్తృతపరచడానికి తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి హైందవ సంస్థలు మరింత గట్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రధానంగా గ్రామాలలో ఆలయానికి మౌలిక సదుపాయాలు కల్పించి అక్కడ ధర్మ ప్రచారం విస్తృతంగా జరిగేలా చూడాలి అని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు గో సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి అని అన్నారు. వేద విద్య కోసం ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలని అభిలాషించారు.

### బ్రాహ్మణ సమాజానికి సైకం జయచంద్రారెడ్డి రూ. 9లక్షలు విరాళం

తిరుపతి బ్రాహ్మణ సమాజానికి ప్రముఖ పారిశ్రామికవేత్త రూపాయి తొమ్మిది లక్షల విరాళం ప్రకటించారు. సనాతన ధర్మ పరిరక్షణకు హైందవ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు, తిరుపతి బ్రాహ్మణ సమాజం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసార్హ మైనవని ఇలాంటి కార్యక్రమాలకు భవిష్యత్తులో తన సహకారం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. సైకం జయచంద్రా రెడ్డి శ్రౌతస్మార్త వేద విద్వాన్ మహాసభకు గౌరవ అతిథిగా హాజరయ్యారు. టీటీడీ తరపున రూ: 25 కోట్లతో నిధి ఏర్పాటుకు కృషి చేస్తాను అని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణకు సనాతన వైదిక ధర్మ పరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున 25 కోట్లతో శాశ్వత వేద నిధి ఏర్పాటుకు కృషి చేస్తానని కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జి భాను ప్రకాశ్ రెడ్డి ప్రకటించారు. సనాతన ధర్మ పరి రక్షణకు కంచిమఠం చేస్తున్న కృషి అమూల్యమైనదన్నారు. కంచిమఠం ఆధ్వర్యంలో హిందూ ధర్మం జరుగుతున్నది అని విశ్వాసం తనకు ఉందని అన్నారు. మరియు తిరుపతి బ్రాహ్మణ సమాజం ఈ తిరుపతి వాస్తవ్యుడుగా వారు చేసే కార్యక్రమాలు అన్నిటి కూడా తనకు తెలుసని వారినీ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకలపతులు జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి గారు బ్రహ్మశ్రీ మద్దులపల్లి సూర్యనారాయణ సలక్షణ గణపాటి , బ్రహ్మశ్రీ శివ సుబ్రహ్మణ్య అవధాని దువ్వూరి పని యజ్ఞేశ్వర యాజులు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్రాహ్మణ సమాజం అధ్యక్షులు కేఆర్ వెంకటాచలం బీమాస్ బాలాజీ కార్య నిర్వాహ కత్వంలో జరిగిన ఈ కార్యములో ముఖ్య కార్యనిర్వాహకులు అర్చకం వెంకట పెరుమాళ్ , బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అజయ్ కుమార్, ఓవి రామ శర్మ, బీమాస్ అశోక్, సింగరాజు ప్రభాకర్, వేదం హరి, అక్షింతలు రవి, నరసింహ చార్యులు, ఆచార్య చక్రవర్తి రాఘవన్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 500 మంది వేద విద్యార్థులు పాల్గొన్న ఈ సభ కంచి స్వామి వారి ద్వారా ప్రారంభోత్సవం నేడు జరిగినది. ఆదివారం సాయంకాలం పరీక్షలలో ఉత్తీర్ణులైన వారందరికీ కూడా స్వామివారి చేతుల మీదుగా పట్టాలు అందింపబడుచున్నాయని తెలిపారు. సభా సంచాలకులుగా బ్రాహ్మణ సమాజ ఉపాధ్యక్షులు ఆచార్య చక్రవర్తి రాఘవన్ వ్యవహరించారు.

## ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ యంగ్ సిటిజన్ కార్యక్రమం

### స్కిమ్స్ కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం కాపుగునేరి స్కిమ్స్ కళాశాలలో తేదీ 12-12-2024 నుండి 13-12-2024 వరకు రెండు రోజులు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ వారు కోటక్ సెక్యూరిటీ సౌజన్యంతో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్ అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా. ప్రిన్సిపాల్ డాక్టర్ గీతా దేవి. ఎన్ ఐఎస్ ఎం అప్రూవల్ ట్రైనర్ డాక్టర్ బి నాగార్జున అధ్యాపక బృందం. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూచువల్ ఫండ్స్, ప్రైమరీ మార్కెట్స్, సెకండరీ మార్కెట్స్,




ఇంపార్టెన్స్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్స్, ఫైనాన్షియల్ ఆపర్చునిస్, కెరియర్ ఇన్ సెక్యూరిటీస్ మార్కెట్స్ అనే అంశాలపై విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ వారు ఆన్లైన్ పరీక్షలను నిర్వహించి సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం ఎన్ఐఎస్ఎమ్ అప్రూవల్ ట్రైనర్ డాక్టర్ బి నాగార్జునని సత్కరించడం జరిగింది.

## ఎంపిడిఓ అవినీతి అక్రమాలపై విచారణ జరపండి

### సిపిఐ నాయకులు జనమాల గురవయ్య

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఎంపిడిఓ అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని సిపిఐ నాయకులు జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి మండలం ఎంపీడీవో అవినీతిపై విచారణ జరపాలని ఈనెల 3న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య పత్రికా ప్రకటన చేయడం జరిగింది. దీనిపైన శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో విచారణ అధికారి చిన్న రెడ్డప్ప విచారణ జరిపారు. జిల్లా అధికారులు స్పందించి విచారణ అధికార నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ విచారణలో



జనమాల గురవయ్య, మండల కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.